# 20th meeting of Working Mechanism for Consultation & Coordination on India-China Border Affairs

December 18, 2020

## భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయ వర్కింగ్ మెకానిజం 20వ సమావేశం

డిసెంబర్ 18, 2020

భారత్-చైనా సరిహద్దు వ్యవహారాలపై సంప్రదింపులు మరియు సమన్వయ వర్కింగ్ మెకానిజం (డబ్ల్యూఎంసీసీ) 20వ సమావేశం 2020 డిసెంబర్ 18న జరిగింది. భారత బృందానికి విదేశీ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శి (తూర్పు ఆసియా) సారథ్యం వహించారు. చైనా బృందానికి చైనా విదేశీ వ్యవహారాల శాఖలో భాగమైన సరిహద్దు మరియు మహాసముద్ర వ్యవహారాల విభాగం డైరెక్టర్ జనరల్ నేతృత్వం వహించారు.

2020 సెప్టెంబర్ 30న చివరిసారిగా జరిగిన డబ్ల్యూఎంసీసీ సమావేశాల తర్వాత నుంచి భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి చోటు చేసుకున్న పరిణామాలను ఇరు పక్షాలు సమీక్షించాయి. సీనియర్ నేతల మార్గదర్శకాలు, రెండు దేశాల విదేశాంగ మంత్రులు మరియు ప్రత్యేక ప్రతినిధుల మధ్య కుదిరిన ఒప్పందాల ప్రకారం పశ్చిమ సెక్టార్లోని ఎల్ఏసీ వెంబడి ఉద్రిక్త ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా బలగాల ఉపసంహరణపై పనిచేయడం కొనసాగించాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. 2020 అక్టోబర్ 12, నవంబర్ 6న జరిగిన 7వ మరియు 8వ విడత సీనియర్ కమాండర్ల సమావేశాలు ఈ అంశంపై లోతుగా చర్చించాయని, క్షేత్ర స్థాయిలో స్థిరత్వాన్ని సాధించేందుకు ఈ చర్చలు కూడా తోడ్పడ్డాయని పేర్కొన్నాయి.

దౌత్య మరియు మిలిటరీ స్థాయిలో లోతుగా సమాలోచనలు కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందాలు మరియు ప్రోటోకాల్స్‌కి అనుగుణంగా ఎల్ఏసీ వెంబడి సాధ్యమైనంత త్వరలో పూర్తిగా బలగాల ఉపసంహరణ, శాంతి, ప్రశాంతతలను పూర్తిగా పునరుద్ధరించే దిశగా ఇరు పక్షాలు పనిచేసేందుకు తోడ్పడేలా తదుపరి విడత (9వ) సీనియర్ కమాండర్ల సమావేశం వీలైనంత త్వరగా నిర్వహించాలని ఇరు పక్షాలు నిర్ణయించాయి.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 18, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.